క్లుప్తంగా

సంతోషిమాతకు పూజలు


పూజలందుకున్న సంతోషిమాత

శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళంలోని సంతోషిమాత ఆలయంలో మార్గశిర శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులతో మూలవిరాట్‌కు అభిషేకాలు, కుంకుమపూజలను అర్చకులు జరిపించారు.

మురపాకలో మేలుకొలుపు


మేలుకొలుపు నిర్వహిస్తున్న భజన బృందం

ఎచ్చెర్ల: లావేరు మండలంలోని మురపాక గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ప్రతీరోజు వేకువజామున జైశ్రీరామ భక్తి భజన మండలి సభ్యులు మేలుకొలుపు నిర్వహిస్తున్నారు. శుక్రవారం గ్రామంలోని పలు వీధుల్లో తిరిగి భక్తిగీతాలను ఆలపించారు.

శ్రీరాముని అక్షింతలకు ప్రత్యేక పూజలు


అయోధ్య శ్రీరాముడి అక్షింతలతో భక్తులు

ఎచ్చెర్ల క్యాంపస్: అయోధ్య శ్రీరాముని ఆలయం నుంచి వచ్చిన పూజిత అక్షింతలకు కుంచాలకూర్మయ్యపేటలోని దేవీ ఆశ్రమంలోని రాజరాజేశ్వరి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవీ ఆశ్రమం పీఠాధిపతి బాలభాస్కరశర్మ ప్రత్యేక పూజలు చేపట్టారు. అక్షింతల స్పర్శ కార్యక్రమం నిర్వహించి, అనంతరం జిల్లాలో అన్ని మండలాలకు చేరవేశారు. గ్రామాల్లో పంపిణీకి విశ్వహిందూ పరిషత్ ఏర్పాట్లు చేస్తుందని జిల్లా అధ్యక్షుడు అనందరావు తెలిపారు.

రాజేశ్వరికి అశ్వం అవార్డు ప్రదానం


అవార్డుతో రాజేశ్వరిని సత్కరిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: పట్టణానికి చెందిన ప్రముఖ సాంఘిక, పౌరాణిక నటి కేతిరెడ్డి రాజేశ్వరికి తిరుపతిలో అశ్వం అవార్డుతో గురువారం సత్కరించారు. సుబ్బరాజు కళాపరిషత్ ఆధ్వర్యంలో జరిగిన నాటక పోటీల్లో పాల్గొన్న ఆమెకు నిర్వాహకులు అశ్వం అవార్డును ప్రదానం చేసి సత్కరించారు. శ్రీకాకుళం రంగస్థల కళాకారులు ఆమెను అభినందించారు.

జీరో టిల్లేజ్‌తో లాభదాయకం


జీరో టిల్లేజ్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం రూరల్: మొక్కజొన్న పంటను జీరో టిల్లేజ్ పద్ధతిలో నాటుకోవడం వలన రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని మండల వ్యవసాయాధికారి ఉషాకుమారి అన్నారు. కిష్టప్పపేట గ్రామంలో వరిపొలంలో దుక్కిదున్నకుండా మొక్కజొన్న సాగు పద్ధతిపై రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కోత కోసిన వెంటనే ఎటువంటి పెట్టుబడి లేకుండా సులభంగా నాటుకునే విధానంపై రైతులు అలవాటు చేసుకోవాలని సూచించారు. తక్కువ పెట్టుబడతో ఆరుతడి పంటలను సాగు చేసుకోవడం ద్వారా మంచి దిగుబడులు సాధ్యమన్నారు. రెడ్డీస్ ఫౌండేషన్ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

జొన్నలపాడు కాలనీలో వైద్య శిబిరం


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

గార: మండలంలోని జొన్నలపాడు కాలనీలో శుక్రవారం 104 వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సాధారణ రోగులతో పాటు బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి పరీక్షలు జరిపి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ మనోజ్‌బాబు, శ్యామ్‌సుందర్, పి.మౌనిక, భూలక్ష్మి, డీఈవో శ్రీనివాస్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

జి.సిగడాం: పెంట గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఓ శారద శుక్రవారం పరిశీలించారు. కేంద్రం వద్ద మౌలిక సదుపాయాలు, సకాలంలో ధాన్యాన్ని మిల్లులకు తరలింపుపై ఆరా తీశారు. సర్పంచ్ పున్నాన అక్కలనాయుడు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు కుసుమ, లక్ష్మీనారాయణ, హరీష్‌నాయుడు పాల్గొన్నారు.

గణిత పితామహుడికి ఘనంగా నివాళి


శ్రీకాకుళం న్యూకాలనీ: శర్వాణీ విద్యాలయలో రామానుజన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యాసంస్థ అధినేత అంధవరపు సూరిబాబు, ఉపాధ్యాయులు

గణితశాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ మ్యాథ్స్ డేని పురస్కరించుకుని రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రామానుజన్ జీవిత విశేషాలను విద్యార్థులకు తెలియజేశారు. మ్యాథ్స్ గొప్పతనాన్ని, మానవాళి దైనందిన జీవితంలో ఉన్న ప్రాధాన్యతను వివరించారు. ఇష్టాన్ని పెంచుకుంటే లెక్కలు చేయడం చాలా సులువన్నారు. ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

–సాక్షి నెట్‌వర్క్


శ్రీకాకుళం న్యూకాలనీ: పీఎన్‌కాలనీలోని న్యూసెంట్రల్ స్కూల్‌లో వివిధ పోటీల్లో బహుమతులు అందుకున్న విద్యార్థులతో ప్రిన్సిపాల్ బి.మల్లేశ్వరరావు, డైరెక్టర్ పి.శ్రీకాంత్ తదితరులు


శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం జీడీసీ (మెన్) కళాశాలలో కేక్ కట్‌చేస్తున్న ప్రిన్సిపాల్ సురేఖ, సత్యన్నారాయణ, మాథ్స్ అధ్యాపకులు


శ్రీకాకుళం న్యూకాలనీ: ప్రభుత్వ ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో ప్రసంగిస్తున్న ప్రిన్సిపాల్ సూర్యచంద్ర, శంకరనారాయణ


శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం హయాతీనగరంలోని ఎంజేపీఏపీబీసీడబ్ల్యూఆర్ బాలికల పాఠశాలలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ జి.స్వరాజ్యలక్ష్మి



శ్రీకాకుళం న్యూకాలనీ: కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ సీహెచ్ అప్పలనాయుడు, ప్రిన్సిపాల్ కె.శివశంకర్


శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకినాడ ఆదిత్య కోఎడ్యుకేషన్ కాలేజీలో బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ వేణుగోపాల్


శ్రీకాకుళం న్యూకాలనీ: లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాథ్స్ డే వేడుకల్లో రవికుమార్, నటుకుల మోహన్, డీవైఈవో విజయుమారి


జి.సిగడాం: జి.సిగడాం జెడ్పీహెచ్‌ఎస్‌లో రామానుజన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, వైఎస్సార్‌సీపీ నాయకులు


శ్రీకాకుళం కల్చరల్: వాడాడ రోడ్డులోని ఢిల్లీ పబ్లిక్ పాఠశాలలో రామానుజం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డైరెక్టర్ సత్యప్రసాద్, ప్రిన్సిపాల్ అర్జున్ చక్రవర్తి


లావేరు: మురపాక కేజీబీవీలో గణిత ప్రాజెక్టును తిలకిస్తున్న ఉపాధ్యాయులు


ఎచ్చెర్ల క్యాంపస్: కేశవరెడ్డిలో కేక్ కట్ చేస్తున్న ప్రిన్సిపాల్ సంధ్యారాణి, సిబ్బంది


ఎచ్చెర్ల క్యాంపస్: ధర్మవరంలో బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యం

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


రణస్థలం: సంక్షేమ పథకాల బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న సాయికుమార్

రణస్థలం: ప్రజాసంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. మండలంలోని పైడిభీమవరం-2 గ్రామ సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. గ్రామ సచివాలయ పరిధిలో లబ్ధిచేకూరిన సంక్షేమ పథకాల జాబితాను ప్రదర్శించారు. ఎచ్చెర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ లంకలపల్లి ప్రసాద్, ఏట ధనుంజయరావు, పార్టీ మండల అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి చిల్ల వెంకటరెడ్డి, మండల నాయకుడు మైలపల్లి కామరాజు, ఎంపీటీసీలు మునకాల దుర్గారావు, ఆకల శ్రీనివాసరావు, గ్రామ నాయకులు అల్లంపల్లి భాషా, బావిశెట్టి నారాయణరావు, రామసూరి, బోగేష్, సూరి, గోవింద తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమం

గార: అర్హులందరికీ సంక్షేమం అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని వైఎస్సార్‌సీపీ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. శ్రీకూర్మం-3 (తండ్యాలపేట) సచివాలయ పరిధిలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించి సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందించడంలో ప్రభుత్వం విజయవంతమైందన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ బరాటం నాగేశ్వరరావు, సర్పంచ్ జి.అనిత, వైస్ ఎంపీపీ అందవరపు బాలకష్ణమూర్తి, ఎంపీడీవో సంజీవి రమణయ్య, మండల పార్టీ కన్వీనర్ పీస గోపి, వైఎస్ ఎంపీపీ అరవల రామకృష్ణ, కొయ్యాన నాగభూషణం, యాళ్ల నారాయణమూర్తి, పొదిలాపు రామజోగి, ఊట అప్పలనాయుడు, రాజు, సెక్రటరీ చెట్టు శంకరరావు పాల్గొన్నారు.

'నగర అభివృద్ధికి సహకరించండి'

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలని ఏసీపీ-1, 2లు హరిబాబు, రమణమూర్తిలు కోరారు. కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఓపెన్ ఫోరంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీలు మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్, సర్క్యులేషన్ పేట్రన్ సక్రమంగా అమల్లోకి తీసుకొచ్చేందుకు వార్డు ప్లానింగ్ సెక్రటరీలు, ఎల్‌టీపీలు కృషి చేయాలన్నారు. ప్రజలంతా సులువుగా ప్లాన్‌లు పొందేలా అవగాహన కల్పించి ప్లాన్‌లు పెట్టించాలన్నారు. ఈ రకంగా చేస్తే అనధికార నిర్మాణాలు తగ్గించడంతో పాటు కార్పొరేషన్ ఆదాయం పెరుగుతోందన్నారు. నూతన ఏడాదిలో జాబ్‌చార్ట్ ప్రకారం విధులు నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో వార్డు ప్లానింగ్ సెక్రటరీలు, ఎల్‌టీపీలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీలు

ఉత్తర ద్వార దర్శనాలకు వేళాయె..

- నారాయణ తిరుమలలో భారీ ఏర్పాట్లు
- 50 వేల మంది భక్తులు వచ్చే అవకాశం

శ్రీకాకుళం కల్చరల్: వైష్ణవ ఆలయాల్లో ఉత్తరద్వార దర్శనాలకు వేళ కోసం ఆలయాల్లో కమిటీ సభ్యులు, అధికారులు ఏర్పాట్లు చేశారు. మార్గశిర ఏకాదశిని పురస్కరించుకొని శనివారం జరగనున్న వైకుంఠ (ఉత్తర) ద్వార దర్శనాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. నగరంలోని నారాయణ తిరుమల వేంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామివారి ఉత్తర ద్వార, వజ్రకవచ దర్శనాలకు ఏర్పాటు చేశారు. ఇందుకోసం ఆలయాన్ని పూలదండలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు గురుగుబెల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ.. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేశామని చెప్పారు. సుమారు 50 వేల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఉచిత క్యూలైన్‌తో పాటుగా ప్రత్యేక దర్శనం, వీఐపీ క్యూలైను ఏర్పాటు చేశామన్నారు. స్వామివారిని ప్రత్యేకంగా పూలతో అలంకరించి గరుడ వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేతంగా వేంకటేశ్వరస్వామివారిని భక్తులకు ఉత్తద్వార దర్శనాలు ఏర్పాటు చేశామన్నారు. శనివారం ఉదయం ఐదు గంటల నుంచి ఉత్తర ద్వారా దర్శనాలు ప్రారంభమవుతాయన్నారు. స్వామివారిని ఉత్తర ద్వారం నుంచి దర్శించుకుంటే వైకుంఠంలో శ్రీమన్నారాయణుడిని దర్శించుకున్నట్లే అని తెలిపారు. అలాగే మూలవిరాట్‌ను వజ్రకవచ దర్శనం, మహాలక్ష్మి అమ్మవారిని బంగారు కవచ దర్శనంలో భక్తులు దర్శించుకుని తరించాలని కోరారు. ఉదయం ఐదు నుంచి మరునాడు ఐదు గంటల వరకు సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణలు జరుగుతాయన్నారు. ఉచిత ప్రసాదాన్ని భక్తులకు అందజేస్తామన్నారు.

నానుబాలవీధిలోని విజయదుర్గ అమ్మవారిని నామాకర్షిణి (బాలాజీ)గా అలంకరించి ఉత్తర ద్వారా దర్శనాలు ఏర్పాటు చేస్తున్నట్లు అర్చకుడు ఆరవెల్లి సూర్యనారాయణ శర్మ తెలిపారు. సాయంత్రం వేంకటేశ్వర కల్యాణం నిర్వహిస్తామన్నారు. అలాగే బ్యాంకర్స్ కాలనీలోని శివబాలజీ ఆలయంలో, పాతశ్రీకాకుళంలోని కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో, చిన్నబజారులోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో, పాలకొండ రోడ్డులోని కోదండరామాలయంలో ఉత్తర ముఖంగా స్వామిని దర్శించుకునేందుకు ప్రత్యేకంగా ఉత్తర ద్వారాలను అలంకరించారు.


ఉత్తరద్వారానికి అలంకరణ


కోదండ రామాలయంలో ఉత్తర ద్వార అలంకరణ

30న ఘంటసాల జయంతోత్సవం

శ్రీకాకుళం కల్చరల్: ఘంటసాల వేంకటేశ్వరరావు 101వ జయంతోత్సవాన్ని ఈ నెల 30 తేదీన కిమ్స్ ఆస్పత్రి ఎదురుగా ఉన్న ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ కన్వీనర్ నిక్కు అప్పన్న తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శివశ్రీ నృత్యనికేతన్ నృత్య దర్శకులు శ్రీకాంత్ శిష్యుల నృత్యప్రదర్శన, ఏఐఆర్, టీవీ ఆర్టిస్టు బీఏ నారాయణచే ఘంటసాల సినీ సంగీత విభావరి జరుగుతోందన్నారు. అభిమానులంతా పాల్గొనాలని కోరారు.

'ఆడుదాం ఆంధ్రా' విజయవంతం చేయాలి

జి.సిగడాం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మంగా నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను సమర్థవంతంగా నిర్వహించాలని ఎంపీడీఓ కె.నిశ్చల కోరారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పాఠశాలల పీడీలు, సచివాలయాల సిబ్బందితో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ నెల 26వ తేదీ నుంచి సచివాలయాల పరిధిలో వివిధ రకాల క్రీడా పోటీలను నిర్వహిస్తామన్నారు. మైదానాల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, పీఏసీఎస్ చైర్మన్ ఎర్నేన ప్రకాశరావు, మండల పంచాయతీ అధికారి ఎస్.శ్రీనివాసరావు, ఎంఈఓలు అరసాడ రవి, ముల్లు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ


శ్రీకాకుళం రూరల్: ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న నాయకులు

శ్రీకాకుళం రూరల్: విద్యార్థులకు అందజేసిన ట్యాబ్‌లతో సులువుగా చదువుకునేందుకు ఆస్కారం ఉందని జెడ్పీటీసీ సభ్యురాలు రుప్ప దివ్య అన్నారు. వంజంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అంబటి శ్రీనివాసరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గొండు కృష్ణమూర్తి, ఎంపీటీసీ సభ్యుడు పెద్దిన ఉమామహేశ్వరరావు, రుప్ప అప్పలసూరి, ఏఎంసీ వైస్ చైర్మన్ మెండ లాల్ బహుదూర్‌శాస్త్రి, పార్టీ నాయకులు చల్ల భాస్కరరావు, లొడ్డు రమణ, కోటిపల్లి వరం, మోహనరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జి.సిగడాంలో..

జి.సిగడాం: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఎంఈఓలు అరసాడ రవి, ముల్లు శ్రీనివాసరావు, హెచ్‌ఎం నర్సింహమూర్తి, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ తదితరులు పాల్గొన్నారు.


లావేరు: ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న దృశ్యం


జి.సిగడాం: విద్యార్థులతో ఉపాధ్యాయులు, నాయకులు

లావేరులో..

లావేరు: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మండల ప్రత్యేక ఆహ్వానితుడు రొక్కం బాలకృష్ణ శుక్రవారం ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఎంఈఓ ఈశ్వరరావు, ఎం.మురళీకృష్ణ, ఎంపీడీఓ సురేష్, ఉపాధ్యాయులు జగన్నాథరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థికి సన్మానం..

లావేరు ఉన్నత పాఠశాలలో 2021లో పదో తరగతి చదువుకున్న ఆదిత్య త్రివేదిని ఎంఈఓ, ఉపాధ్యాయులు శుక్రవారం సన్మానించారు. ఆదిత్య త్రివేది ఈ ఏడాది ఐఐటీ గౌహతిలో సీటు సంపాదించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.


రంగస్థల కళాకారులకు అవార్డులు

శ్రీకాకుళం కల్చరల్: శ్రీకాకుళ రంగస్థల కళాకారులు సమాఖ్య నెలవారీ సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో తిరుపతి మహతి ఆడిటోరియంలో ప్రదర్శించిన ఆసరసాల నాటికకు రెండు అవార్డులు వచ్చాయి. సుబ్బరాజు కళాపరిషత్ నాటిక పోటీల్లో ఉత్తమ ప్రతినాయకుడుగా చిట్టి వేంకటరావుకు, ఉత్తమ రంగాలంకరణకు ఎస్.రమణ అవార్డులు అందుకున్నారు. అలాగే అశ్వం ఆత్మీయ కళాపురస్కారం కూడా చిట్టి వేంకటరావుకు ఇచ్చారు. ఈమేరకు సమాఖ్య కార్యదర్శి రామచంద్రదేవ్ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

జి.సిగడాం: మండల కేంద్రంలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతోపాటు మరమ్మతులు నిర్వహించనున్నారు. ఈ మేరకు విద్యుత్‌శాఖ ఏఈఈ కె.తిరుపతిరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నడిమివలస, జి.సిగడాం, ఎస్‌పీఆర్‌పురం, దేవరవలస, చెట్టుపొదిలాం, ఎందువ, గెడ్డకంచరాం, సేతుభీమవరం, వెలగాడ, వెంకయ్యపేట, జగన్నాథవలస, గొబ్బూరుతోపాటు పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తామన్నారు.

అరసవల్లిలో టెండర్లు పూర్తి


టెండర్ల ప్రక్రియను నిర్వహిస్తున్న అధికారులు

అరసవల్లి: సూర్యనారాయణ స్వామి వారి ఆలయంలో వీఐపీలకు ప్రోటోకాల్ సంప్రదాయంగా అందజేసే ఫొటోలు, శేషవస్త్రాలు (కండువా, జాకెట్లు) సరఫరా చేసే టెండర్ ప్రక్రియ శుక్రవారం ప్రశాంతంగా ముగిసింది. మండపంలో ఈవో వి.హరిసూర్యప్రకాష్, పర్యవేక్షక అధికారి, శ్రీకూర్మం ఈవో జి.గురునాథరావు ఆధ్వర్యంలో ఈ టెండర్/బహిరంగ వేలం ప్రక్రియలో ఫొటోల టెండర్‌లో నలుగురు పాల్గొనగా నగరానికి చెందిన ప్రముఖ ఎస్‌వీజీ ఆర్ట్ గ్యాలరీ అధినేత కర్రి అశోక్ కుమార్ తక్కువ ధర కోట్ చేసిన పాటదారునిగా చిన్నసైజు (రూ.169) పెద్ద సైజు (రూ.485) ఫొటోలను సరఫరా చేసే ఏడాది పాటు హక్కును పొందారు. అలాగే కడపకు చెందిన నాగార్జున టెక్స్‌టైల్స్ వారికి సాధారణ కండువా (రూ.67), సిల్క్ కండువాలు (రూ.120), అలాగే అరసవల్లికి చెందిన దివాకర్ క్లాత్ సెంటర్ వారికి స్వామి వారి చిత్రపటం ముద్రించిన ప్రత్యేక కండువాల (రూ.210) సరఫరా చేసే హక్కుల టెండర్లు దక్కినట్లుగా అధికారులు ప్రకటించారు. ఈవో హరిసూర్యప్రకాష్ మాట్లాడుతూ.. పలు టెండర్లలో తలనీలాల పాట వాయిదా మినహా మిగిలిన టెండర్లు అన్నీ పూర్తయ్యాయని ప్రకటించారు. ఆలయ పాలకమండలి సభ్యురాలు ద్వారపు అనూరాధ అజిత్‌కుమార్, ఆలయ సూపరింటెండెంట్ కృష్ణమాచార్యులు ఉన్నారు.